**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## మా భూములు మాకివ్వండి!

**టెక్స్‌టైల్ పార్క్ వద్ద రైతుల తిరుగుబాటు**

**గేటు తాళాలు పగులగొట్టి ప్రాంగణంలోకి దూసుకువెళ్లిన రైతులు**

**తమకూ న్యాయం చేయాలంటూ సొసైటీ సభ్యుల డిమాండ్**

**షాద్‌నగర్, నందిగామ జూన్ 22:** ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఆశపెట్టి తమ సాగు భూములను తక్కువ ధరకు కొనుగోలుచేశారని.. ఏళ్లు గడిచినా ఇప్పటిదాకా టెక్స్‌టైల్స్ పార్క్ సిద్ధం చేయలేదని రైతులు కన్నెర్ర చేశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చెగూరు రెవెన్యూ శివారులోని హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్ పార్కు గేటు తాళాలు పగులగొట్టి తమ నుంచి సేకరించిన భూముల్లోకి చొచ్చుకెళ్లారు. రైతులు, సొసైటీ సభ్యులు ఆదివారం పెద్ద ఎత్తున ?ఆందోళన చేపట్టారు. తమ భూములు అప్పగించాలని, లేదంటే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. ఈ టెక్స్‌టైల్ పార్కులో జరుగుతున్న అక్రమాల గురించి 'ఆంధ్రజ్యోతి' మార్చి 12న వెలుగులోకి తెచ్చిన విషయం విదితమే. ఉమ్మడి కొత్తూరు మండలం చెగూరు- నర్సప్పగూడ మధ్యన టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కోసం హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్ పార్కు పేరిట 2000 సంవత్సరంలో సొసైటీని ఏర్పాటు చేశారు.


సంపుటి : 1 | సంచిక : 318 | సోమవారం 23-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## శిక్షించి తీరుతాం: ఇరాన్

**టెహ్రాన్, జూన్ 23:**



ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఆ క్రమంలో ఇరాన్‌లోని మూడు అణు శుద్ధి కేంద్రాలపై ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసింది. అలాంటి వేళ ఇరాన్ కీలక నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై దాడులను తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అయితే అమెరికా దాడులను ఆయన ఎక్కడా ప్రస్తావించ లేదు. జియోనిస్ట్ శత్రువు పెద్ద తప్పు చేశారన్నారు. ఇంకా చెప్పాలంటే అతిపెద్ద నేరం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అతడిని శిక్షించవలసి ఉందని స్పష్టం చేశారు. శిక్షించి తీరుతామని తెలిపారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ వేదికగా ఖమేనీ స్పందించారు. ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించింది. అనంతరం ఖమేనీ పైవిధంగా ప్రతిస్పందించారు. ఇక వైట్ హౌస్ వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ అణు కేంద్రాల సామర్థ్యాన్ని నాశనం చేయడమేనని తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న జాబితాలో ఇరాన్ అగ్రస్థానంలో ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. అలాంటి దేశంలోని అణు నిల్వల సామర్థ్యాన్ని నాశనం చేయడం ఒక్కటే మార్గమన్నారు. తద్వారా అణు యద్ధ భయానికి పుల్ పెట్టినట్లు అవుతుందని చెప్పారు.అయితే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు చర్చలు జరిపేందుకు అమెరికా రెండు వారాల గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ రెండు రోజులకే అమెరికా తన నిర్ణయాన్ని మార్చుకుని ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై దాడులకు దిగింది. అయితే అమెరికా కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా.. ఇరాన్‌పై ట్రంప్ దాడికి దిగడం గమనార్హం. మరోవైపు ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమన్ నెతన్యాహు.. అమెరికాను ప్రశంసలతో ముంచెత్తారు.

## శాంతిని నెలకొల్పాలి: మోదీ



న్యూఢిల్లీ, జూన్ 22: ప్రధాని మోదీకి ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు పేజెష్కియాన్ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరువర్గాలు దౌత్య మార్గాలు, చర్చల ద్వారా పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పి, భద్రత, సుస్థిరతను స్థాపించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మోదీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడిపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే విస్ఫోటనం అంచున ఉన్న ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచడం వల్ల అంతర్జాతీయ శాంతి, భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, అమెరికా దాడుల నేపథ్యంలో ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ వద్ద ఎలాంటి రేడియేషన్ లీకేజీ లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) చీఫ్ రాఫెల్ గ్రాసీ ప్రకటించారు. ఇరాన్‌పై అమెరికా దాడిని పాకిస్థాన్ కూడా ఖండించింది. తనను తాను రక్షించుకునే హక్కు ఇరాన్‌కు ఉందని స్పష్టం చేసింది.

## జాప్యం వద్దు.. నియామక పత్రాలు ఇవ్వండి

**ప్రభుత్వానికి గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల విజ్ఞప్తి**

**హైదరాబాద్, జూన్ 22:** గ్రూప్–1కు ఎంపికైన వారికి జాప్యం చేయకుండా నియామకపత్రాలు అందించాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. మూడేళ్ల క్రితం గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎంతో కష్టించామని, రెండు సార్లు పరీక్షల రద్దు, మళ్లీ నిర్వహణ తర్వాత ఎట్టకేలకు తుది జాబితా విడుదలైనా నియామక ప్రక్రియ పూర్తికావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్–1 పోస్టులకు ఎంపికైనవారు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తైన తర్వాత కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టులో కేసులు వేసి కావాలని అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియామక ప్రక్రియలో జాప్యం జరిగితే గ్రూప్–2, గ్రూప్–3 పోస్టుల భర్తీపైనా ప్రభావం పడుతుందని, బ్యాక్‌లాగ్ పోస్టులు పెద్దసంఖ్యలో మిగిలిపోతాయన్నారు. పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తి పారదర్శకతతో నిర్వహించిందని, ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు అవకాశమే లేదన్నారు.




**ఇరాన్ అణు కేంద్రాలపై.. అమెరికా బాంబుల వర్షం**

**2 వారాల గడువిచ్చి రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగిన అగ్రరాజ్యం**

**ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులతో బీభత్సం**

**ఒక్క ఫోర్డోపైనే 12 జీబీయూ-57 బాంబులు**

**30 దాకా తొమహాక్ క్షిపణులతో దాడులు**

**ఇరాన్ అణు కార్యక్రమాన్ని నాశనం చేశాం**

**దాడుల తర్వాత వైట్‌హౌసలో ట్రంప్ ప్రకటన**

**అధికార మార్పిడి తర్వాతే శాంతి స్థాపన**

**ఇరాన్ నాయకత్వ మార్పుపై నెతన్యాహు**

**ప్రతీకారం తప్పదన్న ఇరాన్.. రష్యాతో చర్చలు**

**అగ్రరాజ్యం అణ్వస్త్ర ఒప్పందాన్ని ఉల్లంఘించింది**

**అణు ఒప్పందం నుంచి వైదొలుగుతాం: ఇరాన్**

**అత్యంత సురక్షిత బంకర్‌కు తరలిన ఖమేనీ**

**ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేసిన ఇరాన్**

**టెల్‌అవీవ్, హైఫా, గలీలి, క్రయోట్, ఆరాలో నష్టం**

**ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు**

టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూయార్క్/న్యూఢిల్లీ, జూన్ 22: ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో అమెరికా రంగంలోకి దిగింది. అగ్రరాజ్యం బీ2 బాంబర్లతో విరుచుకుపడింది. ఇరాన్‌లోని ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై బీయూ–57 బంకర్–బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులతో భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో మూడు అణుకేంద్రాలు నేలమట్టమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిలువరించినట్లు.. ఈ విషయంలో తమ లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. అమెరికా సహకారానికి ఇజ్రాయెల్ కృతజ్ఞతలు తెలపగా.. ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైంది. "అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ముగించడం మా వంతు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదెవ్ ఏకంగా "ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకుంటే.. ఆ దేశానికి న్యూక్లియర్ వార్‌హెడ్లను అందజేయడానికి ఎన్నో దేశాలు సిద్ధంగా ఉన్నాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ గ్రూపులు హౌతీ, హమాస్ కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికాను హెచ్చరించాయి. అమెరికా దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు జరిపింది. టెల్‌అవీవ్, హైఫా తదితర ప్రాంతాల్లో తీవ్ర నష్టం నమోదైంది. తమ అమ్ములపొదిలోని 'కోరంషహర్–4 మిసైల్'ను తొలిసారి ప్రయోగిస్తామని ఐఆర్‌జీసీ ఆదివారం ఉదయం ప్రకటించగా.. సాయంత్రానికి ఆ క్షిపణులను నిల్వ ఉంచిన కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేయడం గమనార్హం..! ఇరాన్‌కు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగారు. ఆదివారం తెల్లవారుజామున ప్రణాళికను అమలు చేసి, సగం ప్రపంచం నిద్ర లేచేలోపే "ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. ఈ మూడు అణుస్థావరాలపై తాము విజయవంతమైన దాడిని పూర్తిచేశామని వైట్‌హౌసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రపంచంలో మరే మిలటరీ ఇలా చేయలేదంటూ అమెరికా సైన్యాన్ని కొనియాడారు. "శాంతిని నెలకొల్పేందుకు ఇరాన్ ముందుకు రావాలి. లేకపోతే.. మళ్లీ దాడిచేస్తాం" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇరాన్ ప్రతీకారానికి దిగితే.. ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ వెంటనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ ప్రభుత్వాధినేతలు అమెరికా దాడులను ధ్రువీకరించినట్లు ఐఎసఆర్‌జీ అనుబంధ మీడియా ఐఎసఎన్‌ఏ వెల్లడించింది."యుద్ధం ఇప్పుడే ప్రారంభమైంది" అని పేర్కొంది. ఇరాన్‌పై దాడుల సందర్భంగా అమెరికా తమతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుందని ఐడీఎఫ్ తెలిపింది. కాగా.. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ అణు కార్యక్రమం కేవలం ఆర్నెల్లు వాయిదా పడుతుందని, అందుకే దాన్ని మూడేళ్లకు పొడిగించేలా అమెరికా రంగంలోకి దిగిందని 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. ట్రంప్ కూడా "ఇజ్రాయెల్ 75% కార్యక్రమాన్ని పూర్తిచేస్తే.. మేము మిగతా 25% దాడులతో ఓ ముగింపునిచ్చాం" అని వ్యాఖ్యానించారు.

**అప్పుడే శాంతి: నెతన్యాహు**

ఇరాన్ భవితవ్యం నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అధికార మార్పిడి జరిగితేనే శాంతి జరుగుతుందని పరోక్షంగా అన్నారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. "ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ట్రంప్, నేను తరచూ చెబుతుంటాం. శాంతి అనేది బలప్రయోగం ద్వారానే సాధ్యం. అందుకు ఓ ప్రతినిధి(ఇరాన్ అధికార మార్పును ఉద్దేశించి) అవసరం. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి.. అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను నాశనం చేయడానికి ట్రంప్ చేసిన సాహసాన్ని చరిత్ర గుర్తుంచుకుంటుంది. ఈ నిర్ణయం పశ్చిమాసియా శ్రేయస్సు, శాంతి భవితకు దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు.

**అమెరికాతో చర్చల్లేవు: ఇరాన్**

తమ అణు కేంద్రాలపై అమెరికా దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ప్రతిస్పందన కోసం అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి వ్యాఖ్యానించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస) చార్టర్, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపించారు. "అమెరికా చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి. దీనిపై ఐరాసలో ప్రతి సభ్యదేశం ఆందోళన తెలపాలి. ఇరాన్ సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించడానికి అన్ని అవకాశాలను వినియోగించుకుంటాం. ఇప్పుడే రష్యాకు వెళుతున్నాను. సోమవారం ఉదయం పుతిన్‌తో భేటీ అవుతాను. తదుపరి కార్యాచరణను ఆ తర్వాత ప్రకటిస్తాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక అమెరికాతో చర్చలుండవని తేల్చిచెప్పారు. అణు ఒప్పందం నుంచి వైదొలగుతామని ప్రకటించారు. అమెరికా యుద్ధాన్ని ప్రారంభించిందని, ఇరాన్ ముగింపునిస్తుందని వ్యాఖ్యానించారు. ఇక, ఇరాన్ ప్రభుత్వం అమెరికా దాడికి ముందే శుద్ధి చేసిన యురేనియంను ఫోర్డో నుంచి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు రాయిటర్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఒకట్రెండ్రోజుల ముందు ఆ ప్రాంతంలో కిలోమీటర్ల కొద్దీ ట్రక్కులు మోహరించిన ఉపగ్రహ చిత్రాలను ఆధారాలుగా చూపింది.

## కాళేశ్వరం విచారణ సీబీఐకి ఇవ్వాలి

**కాంగ్రెస్ సర్కారుపై నమ్మకం లేదు**

**మాకు అవకాశం ఉంటే ఈపాటికే.. కేసీఆర్, కేటీఆర్‌ను జైల్లో వేసేవాళ్లం**


**కేటీఆర్‌కు నోటీసులు డ్రామా: సంజయ్**



**కరీంనగర్, జూన్ 22:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సీబీఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విషప్రచారం జరుగుతోందని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని ప్రధాని మోదీ, అమిత్‌షా, నడ్డా మాట్లాడారని.. అదే బీజేపీ వైఖరి అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పని లేకుండా కేంద్రమే నేరుగా సీబీఐతో విచారణ చేయించే అవకాశముంటే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో ఈపాటికే కేసీఆర్, కేటీఆర్‌ను జైలులో వేసే వాళ్లమని సంజయ్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్‌రెడ్డి సర్కారే రక్షణ కవచంగా ఉంటోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో సీబీఐ విచారణ జరపాలని రాహుల్‌గాం?ధీ చెప్పిన మాటలేమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని చెప్పారు. రూ.38 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్షా 20 వేల కోట్లకు అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. నేడు అధికారంలోకి వచ్చినా సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకపోవడంతోనే కాళేశ్వరం డిజైన్ మార్చామని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఇచ్చిందని, కావాలంటే ఆ కాపీని వాళ్లకు పంపుతానని చెప్పారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కడితే రూ.38 కోట్లతోనే పూర్తయ్యేదన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం పార్లమెంట్ ఆమోదించి ఏర్పాటు చేసిన సంస్థ అని, దాని స్వతంత్రపైనే బురదజల్లుతారా..? అని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారసులతో కాళేశ్వరం కట్టారని బీఆర్ఎస్ చెబుతుంటే, ఆ ఆధారాలను కాంగ్రెస్ సర్కారు ఎందుకు బయటపెట్టడంలేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారని, ఆయన వాస్తవాలను ఆధారాలతో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం డ్రామా అని, అందుకే ఎన్ని కేసులున్నా ఆయన్ను అరెస్ట్ చేయడం లేదని సంజయ్ విమర్శించారు.

## పంచాయతీలకు పెండింగ్ నిధులు ఇవ్వండి

**మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ**



**హైదరాబాద్, జూన్ 22:** మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మోదీ నేతృత్వంలో అద్భుత ప్రగతి

**- ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా భారత్**

**- ఉగ్ర పాక్‌కు క్షిపణి దాడులతో సమాధానం - బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి: కిషన్ రెడ్డి**

**బోయినపల్లి, జూన్ 22 :** ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారు 11 ఏళ్లుగా నీతిమంతమైన, పారదర్శక, సమర్థ పాలన అందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ, ఐటీ, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా భారత ప్రధానిగా మోదీ ముందు వరుసలో నిలబడే స్థాయికి మన దేశం ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛభారత్ టాయిలెట్ నుంచి చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో అద్భుత ప్రగతి సాధించామని పేర్కొన్నారు. యూపీఏ హయాంలో రోజూ మీడియాలో కుంభకోణాలే పతాక శీర్షికల్లో ఉండేవని విమర్శించారు. కేంద్రం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. అమెరికా రోడ్లను తలదన్నేలా నేడు మన దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని తెలిపారు.

# రైతును ఉద్యానవన శాఖ ఆదుకోవాలి,

**పామాయిల్ తోటకు నిప్పు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**

**పంట నష్టం నాలుగు లక్షల దాకా ఉంటుంది**

**తొవ్వ ప్రతినిధి,కురవి, జూన్ 22,** అగ్నికి ఆహుతి అయిన పామాయిల్ తోటను హార్టికల్చర్ అధికారులు సందర్శించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని రైతు ధర్మ సోత్ రాధా కుమారి అధికారులను కోరారు. ఆదివారం మండలంలోని మోదుగుల గూడెం గ్రామ శివారు బేగావత్ తండా కు చెందిన రైతు ధర్మసోత్ రాధా కుమారి కాలిపోయిన పామాయిల్ తోట వద్ద బోరుణ విలపించారు. నాలుగు సంవత్సరాల నుంచి 8 ఎకరాల్లో పామాయిల్ తోటను పసిపిల్లల పెంచుకొని ఇప్పుడు కాపుకు





వచ్చిందని నాలుగు ఎకరాల్లో పామాయిల్ తోటను పక్క రైతు ధరావత్ సేట్ రామ్ తన పొలంలో కొయ్య కాళ్లకు నిప్పు పెట్టడంతో మంటలు పెద్ద ఎత్తున మా పామాయిల్ తోటలోకి వచ్చి సర్వేనెంబర్ 357 లో 150 పామాయిల్ చెట్లు దగ్ధమయ్యాయని అన్నారు. సుమారుగా 4 లక్షల రూపాయల నష్టం జరిగినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హార్టికల్చర్ అధికారులు, అగ్రికల్చరల్ అధికారులు సంయుక్తంగా దగ్ధమైన పామాయిల్ తోటను పరిశీలించి ఆదుకోవాలని ఆమె కోరారు.[5:30 pm, 22/6/20258 Thovva Mukesh Peper: బిబిహార్టికల్చర్ అధికారిని శాంతి ప్రియ, ను ఫోన్లో సంప్రదించగా నేను అందుబాటులో లేను రేపు ఉదయం వస్తాను, ఇప్పుడు మా ఫీల్డ్ అసిస్టెంట్ ను పంపిస్తా, నేను రేపు వచ్చి కాలిపోయిన మొక్కలను చూసి మొక్కలు ఇగురు వేస్తాయా లేదా అని నిర్ధారణ చేసుకొని మళ్లీ మొక్కలను రైతుకు ఇస్తాము అని తెలిపారు. పంటల బీమా ప్రభుత్వం పెడతామన్నారు ఈ సంవత్సరం అవుతుందేమో చూడాలి అని తెలిపారు.

# మాప్రాణం పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయం

**స్థానిక ఎన్నికల్లో సరియైన అభ్యర్థిని నిలబెట్టండి, పార్టీ కి ద్రోహం చేసే వాడిని నిలబెట్టవద్దు,**

**ఇంక నా కాంగ్రెస్ పార్టీకి ఓటేసేది ప్రజల మనోగతం - స్థానిక సంస్థల్లో నూరు శాతం టిఆర్ఎస్ గెలుపు,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూన్ 22,**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అవుతుందని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రెడ్యా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయింది ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ కి పవర్ పోయింది వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో నూటికి నూరు శాతం టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. సరియైన అభ్యర్థిని ఎంపీటీసీగా జడ్పిటిసిగా సర్పంచ్ గ వార్డు మెంబర్లుగా చూసి పెట్టాలని, తప్పటడుగు వేసే వాడిని నిలబెట్టవద్దు అని అన్నారు. డోర్నకల్ నాయకులకు పదవులపై వ్యామోహం తప్ప ప్రజల పట్ల అభివృద్ధి పట్ల ఆయనకు శ్రద్ధ లేదని ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలవదని గ్రామాల్లో ఇప్పటివరకు ఆయన అంటే ఎవరు అని అడుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆగ్రహంతో ఊగిపోతున్నారని ఎప్పుడు ఎన్నికలు పెట్టిన టిఆర్ఎస్ పార్టీ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత వస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందని అన్నారు. కులగణన పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే సాకు చూపి ఎన్నికలను వాయిదా వేస్తారని తెలిపారు. అసెంబ్లి ఎన్నికల ముందు డిసెంబర్ 9వ తారీకు 2023 వ సంవత్సరం ప్రమాణ స్వీకారం అయిపోగానే రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మితో, పాటు తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు, ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదు. ప్రజలకు ఆశ చూపి ఓట్లు వేయించుకొని ఇప్పుడు మొఖం సాటేసారని గ్రామాల్లోకి ఎమ్మెల్యేలు రావటం లేదని వస్తే వెంటపడతారని ఆయన అన్నారు. రాష్ట్ర మొత్తం ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలకు ఆకేరు వాగుపై చెక్ డాములు కొట్టుకుపోయి డ్యాముల పక్కన మట్టి కొట్టకపోయి ఉంటే ఇంతవరకు వాటిని పట్టించుకునే నాధుడే లేదని కాంగ్రెస్ కార్యకర్తలు కూడా వాటిని పట్టించుకోకుండా అధికారుల దృష్టికి తీసుకపోకుండా ఉన్నారని అన్నారు. చెరువులు కుంటలు తెగిపోయి తొమ్మిది మాసాలు పూర్తయినప్పటికీ, వర్షాకాలం వర్షాకాలం వచ్చేసింది చెరువుల, కుంటల గండ్లు పూడ్చ లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలకు బీటీ రోడ్లు పర్లాంగు అర కిలోమీటర్ తెగిపోయి బీటీ లేచిపోయి కంకర తేలి ఉన్నా కూడా అధికారులకు గానీ కాంగ్రెస్ కార్యకర్త కార్యకర్తలకు గాని సోయలేకుండా పోయిందని అన్నారు. బీటీ రోడ్ల రిపేర్లకు నిధులు ఉంటాయని సంగతి కూడా వాళ్లకు తెలవదని అన్నారు. అధికారులందరినీ రివ్యూ చేసుకొని ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని తక్షణ మరమ్మతులు చేయించాల్సిన నాయకులు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఇప్పుడు మనోవేదనకు గురవుతున్నారని ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనం గెలిపించింది ఓట్లు వేసింది అని ఓటు వేసిన ప్రజలు బాధపడుతున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారు కసితీరా టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోటలాలయ్య. జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరు పిచ్చిరెడ్డి. టిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోతు రవి నాయక్. పిఎసిఎస్ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి. ఏఎంసీ మాజీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి. దొడ్డ గోవర్ధన్ రెడ్డి. మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ చారి. నూతక్కి నరసింహారావు. నాయకులు వీరభద్ర స్వామి ఆలయ మాజీ ధర్మకర్త బజ్జూరి వెంకట్ రెడ్డి. కో ఆప్షన్ మాజీ మెంబర్ అయూబ్ పాషా. కొప్పుల వెంకటేశ్వర్లు. వెంకటరమణ. వడ్లకొండ వీరమల్లు. సోమనబోయిన లక్ష్మణ్. అక్కినపల్లి మహేష్. కొత్త రాము. అక్కినపల్లి రామ మల్లయ్య. నర్ర వెంకన్న. వడ్లకొండ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# కేదాసి భాస్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**సిపిఐ (ఎమ్.ఎల్) రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ**

**తోవ్వ, బయ్యారం.జూన్ 23బీ** సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ గార్ల,బయ్యారం సబ్ డివిజన్ నాయకులు అమరుడు కేదాసి భాస్కర్ సంతాప సభ ఆదివారం బయ్యారం మండలం చేరువుముందు కొత్తగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ గార్ల,బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి ఆరెం కోటమ్మ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతు కేదాసి భాస్కర్ చదువుకుంటున్న రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పీడీ ఎస్ యు నాయకత్వంతో విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు భాస్కర్ ఆర్ ఎమ్ పి డాక్టరుగా బయ్యారం మండలం ఏజెన్సీ గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారని అన్నారు. పార్టీలో సిద్ధాంత పరంగా వచ్చిన చీలికలో తను నమ్మిన ప్రతిఘటనా పోరాటాల వైపు ధృడంగా నిలబడిన నాయకుడు కేదాసి భాస్కర్, తనపై ప్రభుత్వ పరంగా,రాజకీయ పరంగా ఎన్ని ఒత్తిడులు వచ్చినా అదరకుండా ,బెదరకుండా ప్రజలకోసం చివరి వరకు నిలబడిన నాయకుడు.పార్టీలో అంచెలం చెలుగా ఎదిగి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల, బయ్యారం సబ్ డివిజన్ నాయకులుగా ఎదిగాడని, తను నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా, నిస్వార్ధంగా పనిచేశాడు, పార్టీ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన ప్రజానాయకుడు భాస్కర్ అన్నారు. కేదాసి భాస్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని,అప్పుడు మాత్రమే తనకి నిజమయిన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు ఈకార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కార్యదర్శులు సనప పొమ్మయ్య,బానోత్ ఊక్లా. %వీ=్రూ% రాష్ట్ర నాయకులు వసంతరావ ు,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అర్జునరావు జిల్లా,మండల నాయకులు %ూఖ%. మదార్,B .రాంసింగ్, పూనేం చిన్నలిం గన్న,%దీ%. చిట్టిబాబు, సూర్ణబాక ాంబాబ ు,తోగర కొమరయ్య, జవ్వాజి బాలయ్య, వంగూరి వెంకన్న,%ూ×ఖమీ% జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు,కుక్కమూడి జనార్ధన్,సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట,జూ న్,22:** జల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులుగా తుమ్మేటి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా మెండే విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్ గా పిల్లల వీరన్న, సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, నూనె సాంబయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు,న ూనె శ్రీను, నూనె వాసుదేవ్ మరియు కార్యవర్గ సభ్యులు నూనె దామోదర్, పోలిశెట్టి సతీష్ మెండే స్వామి,మర్రి సురేష్, గందే నాగులు, ఆకుల మహేష్ ,నూనె నాగరాజు, పోలిశెట్టి దేవేందర్ లను గౌరవ అధ్యక్షులుగా సముద్రాల బిక్షపతిని ఎన్నుకోవడం జరిగింది...

**రైతు భరోసా నిధులు విడుదలతో**

# రైతుల కళ్ళలో ఆనందం

**-కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్.**

**బయ్యారం,తోవ్వ,జూన్ 22.**



ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ అన్నారు.ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు.రైతు భరోసాతో విత్తనాలు,ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు.రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ,భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చబోతున్నారని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**

**బయ్యారం,తోవ్వ,జూన్ 22.**



ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## గుండం కుమారస్వామి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 22:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుండం రేవన్ తండ్రి గుండం కుమారస్వామి చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఊరుగొండ శివ కుమార్, బహుజన నాయకులు రొడ్డ శ్రీకాంత్, ఊరటి కుమార్, వంగ మహేష్, జేయేందర్ తో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**యాదాద్రి జిల్లా:రామన్నపేటబీ తోవ్వ ప్రతినిధి: జూన్ 22:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన కంభంపాటి మచ్చగిరి తండ్రి బిక్షమయ్య వయస్సు 34 సంవత్సరాలు. రోజు మాదిరిగానే ఆదివారం తన వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్ర గాయాలు అయినవి .స్థానికులు, కుటుంబ సభ్యులు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తన యొక్క ఎడమ చేతి విరగడంతోపాటు తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వం నేటికైనా సేఫ్టీమోగులు అందించాలనివైద్యానికి కావలసిన పూర్తిస్థాయి ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని స్థానికుల గౌడ సంఘం నాయకులు కోరారు.

# అమెరికా యుద్ధోన్మాదాన్ని -బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి బీజూన్ 22**

అమెరికా యుద్ధోన్మాదపు కాంక్షతో ప్రపంచ దేశాలను అల్లా కల్లోలం చేసేందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. స్థానిక జెపి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన ఆదివారం మొదటి రోజు ప్రారంభం కావడం జరిగింది. ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పద్ధతి లింగయ్య ఆవిష్కరించగా, అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహాంగిర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికా ప్రపంచంలో ఆయుధ సంపత్తితో ఆధిపత్యం చేస్తూ ఇజ్రాయిల్ వంటి దేశాలతో విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతు దన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక విచక్షణ లేకుండా మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తన ఆంక్షలు ధిక్కరిస్తూ నిలబడుతున్న ఇరాన్, పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రభుత్వం సామాన్యులపై బాంబుల వర్షం కురిపిస్తుంది. భారత్ -పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధాన్ని సంబంధంలేని ట్రంప్ మాట్లాడి యుద్ధం నేనే ఆపానని చెప్పి మరోవైపు ఇతర దేశాలపై పైశాచికంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని, సామ్రాజ్యవాద కాంక్షను భారత దేశ ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు ఖండించాలని అన్నారు. సిపిఎం కార్యకర్తలు ప్రస్తుత రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొని గ్రామీణ స్థాయి ప్రజలకు వివరించాలని అన్నారు.

**మనుషుల మధ్య మత వైషమ్యాలు పెంచుతున్న బిజెపి**

మనుషుల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించి విచ్ఛిన్నకర పాలన కొనసాగిస్తున్న బిజెపి విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. మతం- మతోన్మాదం అంశంపై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో పరిపాలన కొనసాగిస్తూ భారత రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువల్ని దెబ్బతీస్తుంది అన్నారు. బిజెపి మత ఉన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్, కందుల హనుమం తు,కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,వేముల సైదులు, బొడిగె రజిత, అవనగంటి నగేష్, గాదె నరేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం, తాళ్లపల్లి జితేందర్,కునూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, గంగాదేవి మల్లేశం, గన్నబోయిన శ్రీనివాస్, నాగటి అంజయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి 25 కోట్లు కేటాయించాలి

## ఉద్యమకారులు - కామ్రేడ్ రెబ్బాస్ రాములు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 22**

రామన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పడి 70 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది.ఈ ఆరోగ్య కేంద్రానికి 11 మండలాల గ్రామ ప్రజలు ఆరోగ్యరీత్యా వస్తూ ఉంటారు.నిత్యం ఔట్ పేషంట్స్ 500 మంది, గర్భిణీ స్త్రీలు 200 మందితో కలిపి సుమారు 700 లకు పైగా నిత్యం ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుంది.అలాంటి చరిత్ర కలిగిన హాస్పిటల్ ను సందర్శించిన ఉద్యమకారులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు విలేకరులతో మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా 2006 సంవత్సరంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రకటించారని, అప్పటినుండి ఇప్పటివరకు గేటు వద్ద ఏరియా హాస్పిటల్ గా కనిపిస్తూ ,రికార్డులలో మాత్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతుందని, 100 పడకల హాస్పిటల్ కావాలని అనేక పోరాటాలు చేసినా కానీ గత ప్రభుత్వము, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలో సుమారు 10 నెలల క్రితం అనేక పార్టీల వారు పోరాటాలు చేసి ఆరోగ్య శాఖామాత్యులకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా సమాచారం అందజేసిన నిమ్మకు నీరెత్తినట్లుగా కనిపిస్తుందని, నకిరేకల్, చౌటుప్పల్ మండలాలలో 30 పడకల హాస్పిటల్ కు 20 సంవత్సరాల చరిత్ర లేదు కానీ, వంద పడక హాస్పిటల్ గా ప్రకటన చేసి బడ్జెట్ విడుదల చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి . ఇంత చరిత్ర కలిగిన రామన్నపేట ఆరోగ్య కేంద్రం వెనకబడిపోతుంది.మొన్న శుక్రవారం రోజున ఉద్యమకారులు, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్థానిక సమస్యలను అందుబాటులో ఉన్న డాక్టర్లతో మాట్లాడామని, హాస్పిటల్ సిబ్బంది 22 మందికి గాను నలుగురు మాత్రమే పని చేస్తున్నారని, రామన్నపేట హాస్పిటల్ ఆవరణంలో ఉన్న చెట్ల ద్వారా వాటి వేర్లు పాత భవనం గోడలను ఛేదించి మరుగుదొడ్ల లోకి ప్రవేశించి డాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితులతో కూడుకున్న సమస్య ఏర్పడింది.అందుకు కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల 76 లక్షలు మంజూరు చేశామని ఒప్పుకున్న, రాష్ట్ర ప్రభుత్వం దానికి మిగతా ఖర్చులు పెట్టుకోమని కేంద్ర ప్రభుత్వం అడగగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లేదని చెబుతుందని,



వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు నిధుల మంజూరు చేసి వంద పడకల హాస్పిటల్ గా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారులుగా కోరుతున్నాము. అంతేకాకుండా రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు నిధులు కేటాయించడమే కాకుండా రామన్నపేట మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని, లేని పక్షంలో రెండు మూడు రోజులలో మండలంలోని అన్ని పార్టీల నాయకత్వంతో మరియు అన్ని గ్రామాల మాజీ సర్పంచులతో, ఎంపీటీసీ లతో కలిపి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమకారులు ఆధ్వర్యంలో జూలై మొదటి వారంలో పోరాటం సాగిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గంగపురం యాదయ్య, కందుల నరసింహ, పెండెం రవీందర్, నరసింహ చారి, ఇమామ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య,వైద్యాన్ని బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు అందించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్




**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి :జూన్ 22**

దేశంలో,తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్య,వైద్యాన్ని అందించే దమ్ము ధైర్యం కేంద్ర బిజెపి,రాష్ట్ర కాంగ్రెస్ పాలకులకు ఉందా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు శనివారం రాత్రి వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో అమరజీవి వేముల మహేందర్ నాల్గవ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సిపిఎం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో ఉచిత వైద్యం ఉచిత విద్య అందిస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత విద్యా వైద్యాన్ని అందించగలరా అని ప్రశ్నించారు దేశంలో రాష్ట్రంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు విద్యా వైద్యానికి వారి యొక్క సంపాదనలో 85% ఖర్చు చేస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు దీంతో వారు అప్పులు చేసి విద్య వైద్యాన్ని పొందాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వం ప్రభుత్వ విద్య మరియు వైద్యాన్ని నామమాత్రంగా అమలు చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని అన్నారు పేదలు నాణ్యమైన విద్యను,వైద్యాన్ని ఎందుకు అందుకోలేకపోత న్నారో దీనికి కారకులు ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నుండి దేశంలో కాంగ్రెస్,బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీలు పరిపాలించాయి కదా నేటికీ ఎందుకు ఉచిత వైద్యం విద్యను అందించ లేకపోయారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలో భారత దేశం నాలుగో స్థానంలో అభివృద్ధి చెందిందని పదేపదే ఏ రకంగా అంటున్నారో దేశంలో పేదరికం లేదా పేదరికం లేకుండా నిర్మూలిస్తామని ప్రకటించగలరా అంటూ ప్రశ్నించారు ఎన్ని ప్రభుత్వాలు మారిన పాలకులు మారడం తప్ప పేదలు కూలీలు వ్యవసాయ కార్మికులు రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారంతా ప్రజల్ని ఓట్లేస్తే యంత్రాలుగా చూస్తున్నారని ప్రజలు చైతన్యం కన్నాన్ని రోజులు వారి పాలన తీరు మారదని అన్నారు అందుకే వేముల మహేందర్ ప్రజా నాయకునిగా,ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసి అనేక భూమి కూలి పోరాటాలు నిర్వహించారని వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ సుమారు 33 సంవత్సరాలపాటు సిపిఎం పార్టీ వివిధ ప్రజా సంఘాల్లో నాయకునిగా పనిచేసి అనేక ప్రజా సమస్యలను పరిష్కారం చేశారని గుర్తు చేశారు అనేక గ్రామాల్లో భూమిలేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెన్షన్లు,రేషన్ కార్డులతో పాటు కూలీలకు కూలి పెంచాలని అనేక పోరాటాలు నిర్వహించారని మండల పరిషత్ వైస్ ఎంపీపీ గా పనిచేసి మండల ప్రజల ఆదరాభిమానాలను చురగొన్న వ్యక్తిగా గొప్ప పేరు తెచ్చుకున్నారని, చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను వదలకుండా కడవరకు మోసిన ఆయన యొక్క ఆదర్శాన్ని, స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలంటే వారు నడిచిన బాటలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ పేదలు,కూలీలు కష్టజీవుల పక్షాన నిలబడాలని అదే ఆయనకిచ్చే ఘనమైన నివాలని అన్నారు ఈ కార్యక్రమానికి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, దొడ్డి బిక్షపతి,శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ సహాయ కార్యదర్శి మారబోయిన నరసింహ,మాజీ ఎంపీటీసీ బుగ్గ అయిలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పైళ్ళ వీరారెడ్డి, మాజీ డైరెక్టర్ వడ్డమాని వెంకటయ్య,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు వడ్డెమాని మధు, బుగ్గ ఉదయ్,వేముల జ్యోతిబస్, తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారి మహంతికి సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం పట్టు వస్త్రాల బహుకరణ



**తొవ్వ ,కేసముద్రం ,జూన్ 23:**

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంది మమత-సతీష్ దంపతుల కుమార్తె మహంతి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో చిలువేరు ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చిన్నారులను నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారులు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చాగంటి రాములు,పెద్ది విజేందర్,మునికుంట్ల కన్నయ్య,కంకల బీరయ్య, ప్రవీణ్ కుమార్,వచ్చాల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో మన సత్త చాటుదాం

## బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం మాజీ మంత్రి దయాకర్ రావు




**తొవ్వ ,తోరురు ,జూన్ 22:**

స్థానిక పోరుకు సన్నద్ధం అయి మన గులాబీ పార్టీ సత్త చాటుదాం అని మాజీ మంత్రి దయాకర్ రావు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆదివారం తొర్రూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమీక్షా సమావేశం ఏర్పాటుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలని మోసపూరిత కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తంప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు మన బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని .నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది మన కెసిఆర్ అయితే ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసే ఈ కపట కాంగ్రెస్ మధ్యలో 2 సార్లు రైతు భరోసా ఎగగొట్టారన్నారు ఈ విషయం రైతులకి అర్థం అయ్యేలా చేయాలి. పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో 6 మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మున్సిపల్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేత తోట సాగర్

**జూన్ 22( కరీంనగర్)**



కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయి ని బీజేపీ నాయకులు, ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొన్న దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని కమీషనర్ ను కోరారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని తోట సాగర్ పేర్కొన్నారు.

# యూనియన్ ఉపాధ్యక్షుడిని పరామర్శించిన టీవైజెఎఫ్ యూనియన్ అధ్యక్షులు,సభ్యులు

**కంగ్టి జూన్ 22**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం టీ వై జె ఎఫ్ యూనియన్ ఉపాధ్యక్షులు కంగ్టి మండలా ముకుంద నాయక్ తాండకు చెందినపరశురాం కు ఇటువలే హార్ట్ ప్రాబ్లం వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి బాగోగులు గురించి మరి మరి అడిగి తెలుసుకొని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల టి వై జె ఎఫ్ యూనియన్ అధ్యక్షులు షేక్ జలీల్, మరియు సంగారెడ్డి డిస్ట్రిక్ట్, టీ వై జె ఎఫ్ ఉపాధ్యక్షులు,హలిగే రాజు, సభ్యులు షేక్ మజార్, ఎస్. మోహన్,వి. శిషిర్,ఆర్ సంజీవ్. తదితరులు పాల్గొన్నారు

# రాజేందర్ కు రాష్ట్ర జానపద కళా పురస్కార్ అవార్డు

**జగిత్యాల జూన్ 22:**

పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్లో స్థాపించిన ఆలయ ఫౌండేషన్ వారు జానపద కళా పురస్కార్ అవార్డును శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలిగిరి రాజేందర్ అందుకున్నారు. నేరెల్ల గ్రామానికి చెందిన రాజేందర్ గత 25 సంవత్సరాలుగా కళారంగంలో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వేలాది ప్రదర్శనలు ఇస్తూ, ప్రజలలో సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించినందుకుఈ అవార్డును అందజేస్తున్నట్లుగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి తెలియజేశారుఈ అవార్డును పెద్దపెల్లి మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, వకుళాభరణం కృష్ణ మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు ను అందుకున్న రాజేందర్ ను పలువురు ప్రజాప్రతినిధులు, కళాకారులు అభినందించారు.

# ఖరీఫ్ సాగు సమస్యలు తీరేనా



**హైద్రాబాద్ :** 'వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని... అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని...' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వ్యవసాయశాఖ అధికార్లతో ఇటీవలే సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ...ఇప్పటికే అన్ని జిల్లాలకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని... ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్‌లో ఉన్నాయని, సీఎంకు అధికారులు వివరించారు. కానీ, ఆచరణలో ప్రతి సంవత్సరం జరుగుతున్నది మరో విధంగా ఉంటున్నది. ఈ సంవత్సరం కూడా దానికి భిన్నంగా ఉండబోదని భావించాల్సి వస్తున్నది. మొత్తం విత్తన అవసరాల్లో ప్రభుత్వ విత్తన సరఫరా 20శాతం మాత్రమే. అలాగే ఎరువుల కొరత కూడా ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని సాధారణం కంటే ముందే తాకాయి. తెలంగాణలో కూడా రుతుపవనాలు వ్యాపించాయి. ఫలితంగా రాష్ట్రంలో తొలకరి జల్లులు పడుతున్నాయి. దీంతో రైతాంగానికి ఆశ కలుగుతోంది. గత ఏడాది అకాల వర్షాలు, నాసిరకం, కల్తీ విత్తనాలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం వంటి సమస్యలన్నీ రైతులను నష్టపరిచాయి. దీంతో రైతు ఆత్మహత్యలు కొనసాగాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకొన్న రైతాంగం బాధల్ని దిగమింగుకొని మళ్ళీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. 'తమది రైతు ప్రభుత్వమ'ని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం కోటి 34 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు ఖరీఫ్‌లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి 66.80 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాల్లో... అలాగే మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, కంది, ఇతర ఉద్యానవన పంటలు వేయనున్నారు. ఇందుకు వరి విత్తనాలు 16.70 లక్షల క్వింటాళు, 90 లక్షల పత్తి ప్యాకెట్లు, క్వింటాళ్ల కొద్దీ సోయాచిక్కుడు విత్తనాలు అవసరం అవుతాయి. అయితే విత్తనాలు అందుబాటులో ఉంచామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, విత్తనాల లోటును ఆసరా చేసుకొన్న వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యల పేరుతో విత్తన కంపెనీలపై కాకుండా, అమ్మేవారిలో కొందరిపై చర్యలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నది. ఇది నకిలీ విత్తన సమస్యకు పరిష్కారం కాదు. ఈ సందర్భంగా జన్యు శాస్త్రేత్త సుమన్ సహాయ్ చెప్పిన మాటలు గమనార్హం. "విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్‌లో వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారింది. అన్నదాతలకు నష్టాలను మిగల్చటంతో పాటు నేల సాంద్రత దెబ్బతినటంతో సహా అనేక దుష్పరిణామాలకు కారణమవుతోంది. హరిత విప్లవ సమయంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విత్తనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి విత్తనాలను ఉత్పత్తి చేయించి రైతులకు పంపిణీ చేయించేవి. క్రమేపీ వాటిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కార్పొరేట్, బహుళజాతి సంస్థల రాజ్యం నడుస్తోంది." "సాగు విస్తీర్ణం లక్ష్యాలను ప్రైవేట్ రంగం తమకు అనుకూలంగా మార్చుకొంటోంది. రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వడం లేదు. విత్తన నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంటలు వేసి నష్టపోయిన తరువాతే లోపాలు బయటపడుతున్నాయి. మోసపూరిత సంస్థలపై చర్యల్లేవు. రైతులకు నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు." ఈ పరిస్థితులన్నీ మారాలి. వాస్తవానికి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులతో పాటు, రుణాలు, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులూ అవసరమే. అవి కౌలు రైతులతో సహా పేద, మధ్యతరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో సకాలంలో ప్రభుత్వమే అందించాలి. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సరఫరా చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించి అమలు చేయాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు తగిన ప్రణాళికలు రూపొందించి కృషి చేయాలి. అప్పుడే ఖరీఫ్ సాగుతో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి.

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే

పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%–%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు



సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన పనులు కావు. కక్ష కక్షనే ఇస్తుంది. ఉగ్రవాదానికి అది కూడా దారి తీస్తుంది. మన దేశంలో అధిక సంఖ్యాకుల మతస్వామ్యం వంటిదే రాజ్యమేలుతున్నది. వక్ఫ్ బిల్లులో మోదీ ప్రభుత్వం తేదలిచిన మార్పులను సెక్యులర్ రాజ్యాంగ రక్షకురాలైన సుప్రీంకోర్టు తీవ్రంగా ప్రశ్నించడమే ఇందుకు నిదర్శనం. ఉగ్రవాదం క్రూరమృగం కంటే ప్రమాదకరమైనది. దాని నిజమైన మూలాలు తెలుసుకొని వాటిని నిర్మూలించినంతవరకూ పేట్రేగుతూనే ఉంటుంది.

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సద్దుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది. పాత–కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు–మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతు న్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

## పాకిస్థాన్‌ను ముంచిన

# మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహెబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.



## మెగా ఫోన్ పట్టనున్న చందమామ?

నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు. ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.

## విశ్వంభరలో అదిరిపోయే
# ఐటమ్ నంబర్?



ఈ ఏడాది రాబోతున్న చిరంజీవి సినిమా 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ ఒకటి వెలుగు చూసింది.

కథానుగుణంగానే ఈ సినిమాలో ఐటెం సాంగ్‌ని మేకర్స్ ప్లాన్ చేశారట. నిజానికి ఈ సినిమా సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి కాగా, కేవలం ఈ పాట కోసమే భీమ్స్ సిసిరోలియోని మేకర్స్ రంగంలోకి దింపారట. ప్రస్తుతం భీమ్స్ ఈ పాటను స్వరపరిచే పనిలో ఉన్నారట. ఈ ఐటమ్‌సాంగ్‌లో చిరంజీవితోపాటు నర్తించే అదృష్టాన్ని కన్నడ నటి నిశ్వికా నాయుడు సొంతం చేసుకున్నదని సమాచారం. కన్నడ చిత్రం 'కరటక దమనక'లో ప్రభుదేవతో కలిసి నిశ్వికా నర్తించిన 'హితలకా కరిబయడా మావ..' సాంగ్ తెలుగునాట కూడా ఎంత హిట్ అయ్యిందో తెలిసిందే.ఆ పాటలో ప్రభుదేవాకు ధీటుగా డాన్స్ చేసిన నిశ్వికా.. త్వరలో మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనుందని ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో టాక్. యూవీ క్రియేషన్స్ పతాకంపై వి.వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

## ఎవరినీ కించపరచలేదు



'కన్నప్ప' చిత్రంలో బ్రాహ్మణులనుగాని, ఇతర కులాల వారికిగాని కించపరచలేదని చిత్ర రచయితల్లో ఒకరైన ఆకెళ్ల శివప్రసాద్ అన్నారు. మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని బ్రహ్మానందం, సప్తగిరి పాత్రల పేర్లు తమ వర్గాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని బ్రాహ్మణ సంఘాలు కోర్టుకెక్కాయి. ఈ వివాదంపై రచయిత ఆకెళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్యం ఆధారంగా తెరకెక్కించాం. ఇందులోని ప్రతి పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ చిత్రాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులకు చూపించాం. వారు ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సినిమాను తీశారు. ఏ వర్గం వారిని కించపరిచే ఉద్దేశ్యం చిత్రబృందానికి లేదు. దయచేసి వదంతులను నమ్మొద్దు' అని కోరారు. ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

## ఆదర్శవాది అపూర్వగా..

'వ్యంగ్యంతో కూడిన హృద్యమైన కథ 'ఉప్పుకప్పురంబు'. ఇందులో అపూర్వగా కనిపిస్తా. దృఢనిశ్చయం కలిగిన ఆదర్శవాది అపూర్వ. అయితే.. విషయ పరిజ్ఞానం మాత్రం తక్కువ. భిన్నమైన పాత్ర అన్నమాట. గ్రామీణ సంస్కృతుల నేపథ్యంలో ఈ పాత్ర సాగుతుంది. ఓ గంభీరమైన సమస్యను ప్రజల దృష్టికి తీసుకురావడానికి నా పాత్ర చేసే ప్రయత్నం ఆసక్తికరంగా, మనసుల్ని హత్తుకునేలా ఉంటుంది.' అని కీర్తి సురేశ్ చెప్పారు. ఆమె, సుహాస్ ముఖ్య పాత్రధారులుగా నటించిన వ్యంగ్య హాస్యభరిత చిత్రం 'ఉప్పుకప్పురంబు'. ఐ.వి.శశి దర్శకుడు. రాధిక లావూ నిర్మాత. ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వేదికగా జూలై 4 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో కీర్తి సురేశ్ మాట్లాడారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

## నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

### సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ఘటన

### వరుసకు మేనమామ అయ్యే వ్యక్తే నిందితుడు



**తొవ్వ డెస్క్ .జూన్ 23:**
సంగారెడ్డి జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై వరుసకు మేనమామఅయ్యే యువకుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం కంది మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలరాజుకు వరుసకు సోదరి అయిన మహిళ అనారోగ్యం కారణంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. ఈ క్రమంలో ఆమె కూతురు (4) పక్కనే ఇతడి ఇంటి వద్దకు ఆడుకోవడానికి వెళ్లగా ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. ఏడుస్తూ ఇంటికి వెళ్లిన చిన్నారిని తల్లి ఆరా తీయగా అసలు విషయం తెలిసింది. పోలీసులు చిన్నారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్టు తెలిపారు.

## సర్వేయర్ తేజేశ్వర్ హత్య కలకలం

### పేండ్లి అయిన నెలలోపే దారుణహత్యకు గురైన సర్వేయర్





**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 19:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సర్వేయర్ తేజేశ్వర్ (33) దారుణ హత్య కేసులో కీలక విషయాలు వెలు గులోకి వస్తున్నాయి. భూముల సర్వే చేసే తేజేశ్వర్ పెళ్లి అయి నెల రోజులే అయ్యింది. కొత్త జీవితంలో మొదలు పెట్టిన తరుణంలో ఈ యువకుడిని కిరాతకులు పొలం సర్వే నెపంతో కిడ్నాప్ చేసి హత్యచేశారు. ఈనెల 17న పొలం సర్వే చేయాలంటూ గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని సంప్రదించి బయటకు తీసుకెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ తర్వాత ఫోన్ స్విచాఫ్ కావడం, తిరిగి ఇంటికి రాకపోవడం అనుమానాలకు దారి తీసింది. చివరకు నంద్యాల జిల్లా పాణ్యం వద్ద అతని మృతదేహం కనిపించింది. కాగా, తేజేశ్వర్ హత్యలో భార్య, అత్త పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ హత్య కుట్ర వెనుక కర్నూలుకు చెందిన ఓ బ్యాంకు ఉద్యోగి ప్రమేయ మున్నట్టుగా సోషల్ మీడియాలో వార్తలు షికార్లు కొడుతు నయి. ఇదే విషయంపై తేజేశ్వర్ తల్లిదండ్రుల ఫిర్యాదుతో మృతుడి భార్య, అత్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

## హీరో విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు

### ఆదివాసీ గిరిజనులను కించపరిచేలా వాక్యాలు

**తొవ్వ డెస్క్ :జూన్ 19:**



సినీ నటుడు విజయ్ దేవర కొండపై రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. హీరో సూర్య నటించిన రెట్రో మూవీ ఆడియో ఫంక్షన్లో విజయ్ మాట్లాడుతూ.. పాత కాలంలో గిరిజన తెగలు కొట్లాడుకునే లా ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్ దేశాలు కొట్లాడుకుంటున్నాయని ఆదివాసీ గిరిజనులను వివాదాస్పద వాఖ్యల నేపథ్యంలో గిరిజనులను కించపరిచేలా ఉన్నాయని గిరిజన సంఘాలు ఆరోపించాయి. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం పలువురు నాయకులు రాయదుర్గం పీఎస్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.గతంలో ఇదే విషయంలో తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసీ గిరిజన చైతన్య సంఘాలు ముక్కుముడిగా ఆందోళనకు చేపట్టనున్నట్టు సమాచారం

## గుత్తా చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జూన్ 22 :**



నకిరేకల్ నియోజకవర్గంలో పంపిణీ చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిధాన్ పల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆదివారం ఎంపీడీవో,ఎంపీఓ, సెక్రటరీ సుమన్ కుమార్ మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుత్త నరసింహారెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేదే లేదు....

### వర్షాకాలంలోను మరింత ఏరివేత ....


### మార్చి 2026లోగా నక్సల్స్‌ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యం

### కేంద్ర మంత్రి అమిత్ షా



**తొవ్వ ,ప్రతిcధి జూన్ 17:**
మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేదే లేదc కేంద్ర మంత్రి అమిత్ షా ఖరాకండిగా చెప్పారు . ఆపరేషన్ కాగార్ సాగుతుందc మరో సరి స్పష్టం చేశారు ఆయుధఃలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలc మావోయిస్టులను కోరారు. వర్షాకాలంలో కూడా నక్సల్స్ ఏరివేత కొనసాగుతుందc, మార్చి 2026లోగా నక్సల్స్‌ను పూర్తిగా cర్మూలించడమే తమ లక్ష్యంc అనాశీరు. ఆయుధఃలు వదలిన వారిc తాము హృదయపూర్వకంగా స్వాగతిస్తామc తెలిపారు.రెండు రోజుల పరcటన సందర్భంగా పలు కీలక పనులకc శంకcస్థాపన ఆయన ఈ మేరకc ఛత్తీస్‌గఢ్‌లో ఆయన కీలక వాcఖcలు చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో విఘః దేవ్ సాయి ప్రభఁత్వం దూసుకcపోతుందc, నక్సల్స్ ఏరివేతలో అతిపెద్ద విజయం సాధించారc అమిత్ షా ప్రశంసించారు. నక్సల్ వcతిరేక ఆపరేషన్‌ను వేగవంతం చేయడమే కాకcండా, ఎప్పటికప్పుడు దఃcకి మార్గcర్దేశం చేస్తూ వస్తుందc తెలిపారు. తాను గత పదకొండు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్‌కc వస్తునాశీc చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌ను అభివృద్ధి చేసిన ఘనత ప్రధఃc మోదీకే దకcృతుందc వాcఖాccంచారు. అంతకcముందు ఛత్తీస్‌గఢ్‌లోc నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో మూడు నూతన కారcక్రమాలకc అమిత్ షా ఆదివారం శంకcస్థాపన చేశారు. నేషనల్ ఫోరెcృక్ సైన్స్ యూcవర్సిటీ కాcంపస్, సెంట్రల్ ఫోరెcృక్ సైన్స్ లాబొరేటరీ పనులు ప్రారంభించారు. వాటితో పాటు ఎన్‌ఎఫ్ఎస్ యూcవర్సిటీ శాశ్వత కాcంపస్, ఛత్తీస్‌గఢ్-ఐహబ్ కూడా ప్రారంభించారు.

## తెలంగాణపంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు.



రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని, ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే.. బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, గతంలో చేసిన పనులకు మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# రప్పా.. రప్పా...ఈ రాష్ట్ర సంస్కృతి కాదు

## రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారు?

## సినిమా డైలాగులతో రెచ్చిపోతారా

## బీఆర్ఎస్ పోస్టర్ల ప్రదర్శనపై మంత్రి పొంగులేటి ఫైర్

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 18:**
రప్పా.. రప్పా.. రాజకీయం ఏపీ నుంచి తెలంగాణకు పాకుతుందని బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిపిస్తున్నారా అంటూ రాష్ట్ర మంత్రి పొంగులేటీ ఫైర్ అయ్యారూ . మాజీమంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డిల అభిమానులు కూడా రప్పా రప్పా.. అనే డైలాగులతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి.. 3.0 లోడింగ్ అంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ డైలాగ్ వార్తపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పర్యటన సందర్భంగా స్పందిస్తూ 'రప్పా రప్పా.. అంటూ ఫ్లెక్సీలు వేసుకుం టున్నారని, ఇదంతా దేనికోసమని బీఆర్ఎస్ పార్టీ నేతలను నిలదీశారు. శాంతి భద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. సినిమా డైలాగులు వాడుకొని రెచ్చిపోతున్నారంటూ ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి శాంతిభద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా శాంతి భద్ర తలకు విఘాతం కలిగిస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు.




# రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షితో భేటీ.. కొండా దంపతులపై కంప్లైంట్

## మురళిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్...

**తొవ్వ డెస్క్ ,జూన్ 24:**
ఉమ్మడి నేతలు కొండా కుటుంబంపై చర్యలు తీసుకోవాలనిలేకపోతే పార్టీ ఇబ్బందుల పలు అవుతుందని స్థానిక ఎన్నికల వేళా హై కమాండ్ కు అల్టిమేట్ జారీ చేశారు ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతల్లో . మంత్రి కొండా సురేఖ దంపతులపై నేతలు యుద్ధం ప్రకటించినట్లు తెలుస్తోంది. పార్టీకి తాము కావాలో.. కొండా ఫ్యామిలీ కావాలో మీరే తేల్చుకోవాలని కాంగ్రెస్ అధిష్టానానికి వరంగల్ నేతలు అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. మంత్రి సురేఖ అనుస రిస్తున్న తీరు.. కొండా మురళి వ్యాఖ్యలను చాలా సీరియస్ తీసుకున్నారు. రెండ్రోజుల క్రితం వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి క్యాంపు ఆఫీస్లో భేటీ అయిన నేతలంతా.. ఇవాళ హైదరాబాదు చేరుకున్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్తో భేటీ అయ్యారు. అనంతరం కొండా సురేఖ దంపతులపై కంప్లైంట్ చేశారు.కొండా మురళిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణకు సైతం కమిటీ...అధిష్టానం ఈ విషయంలో మౌనం వహించొద్దని ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేశారు. వారి ఫిర్యాదుపై స్పందించిన మీనాక్షి నటరాజన్.. ఇప్పటికే కొండా మురళి వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని చెప్పినట్లు సమాచారం. విచారణకు సైతం కమిటీ వేయాలని నిర్ణయించినట్లు వారి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జిల్లాకు సంబంధం లేని నేతలతో పారదర్శకంగా విచారణ చేయిస్తామని వారికి మీనాక్షి హామీ ఇచ్చినట్లు వార్తలు వినిపి స్తున్నాయి. మీనాక్షిని కలిసిన వారిలో కడియం, రాజేందర్ రెడ్డి, గండ్ర, రేవూరి, ఎర్రబెల్లి స్వర్ణ ఉన్నట్లు తెలుస్తోంది.